# ది ద్వృక్ష

నాగభైరవ ఆంజనేయులు



వర్షం తగ్గుముఖం పట్టినట్టుంది. ఒక్కో చినుకే రాలుతుంది. తాగినవాడి నోటినుండి వెలువడుతున్న మాటల్లా. చిరుగాలి చలిపిగా వీస్తోంది వాతావరణం మత్తుగా వుంది. డాక్టర్ లేచి వెళ్ళి కిటికీలోనుండి పైకి చూశాడు. ఆకాశం మగతగా చూస్తోంది. మబ్బులు మందంగా సాగుతున్నాయ్. కిటికీ తలుపులు మూసి వచ్చి స్విచ్ వేశాడు. సంశయిస్తూ వెలిగింది ట్యూబ్‌లైటు. వెన్నెలలాటి వెలుగు గదిని పరచుకొంది.

"మరో పెగ్" తనగ్లాసును నింపుకొని 'త్రిబులెక్స్' రమ్‌ను శంకరం గ్లాసులోకి పంప బోతూ అడిగాడు డాక్టర్.

"ఇప్పటికే లిమిట్ దాటింది. ప్లీజ్" తన అభ్యర్థనను అంగీకరించడని బాగా తెలిసినా శంకరం వారించాడు చేయి అడ్డు పెడుతూ.

శంకరం చేతిని పక్కకు తప్పించి "హ్వాట్ అప్పుడే" అంటూ నిండుగానవ్వుతూ గ్లాసునింపాడు డాక్టర్.

శంకరం తలెత్తి గోడకు తగిలించి వున్న పటాన్ని కేసి చూశాడు. మురికి గుంటలో నీళ్ళను చప్పరిస్తుందో కుక్కపిల్ల. శంకరానికి నవ్వొచ్చింది. మరుక్షణంలోనే మనసు చిప్పుక్కుమంది. ఆ కుక్కపిల్లకు, తాగే మనుషులకు తేడాఏమిటి? తాగుడుకు ఎందుకిలా బానిసలయి పోతున్నారు? అది కేవలం మనిషిలోని బలహీనతే నని తేల్చుకున్నాడు శంకరం.

"నేను ఇంటికి పోలేని పరిస్థితిని మాత్రం తెప్పించకు...ప్లీజ్" శంకరం వేడుకున్నాడు.

"ఇంటికి వెళ్ళకపోతే పెళ్ళాం బెంగపడి పోతుందా" డాక్టర్ పరిహాస మాడాడు.

"అబ్బే అదికాదు ...... అయినా మనుషులకు పశువులకు వున్న తేడా నీకు తెలుసుగా, ఆ ఆలోచనా శక్తి పోయేంతవరకు తాగితే ఇక మనుషులకున్న ప్రత్యేకత ఏముంది?"

"ఓహో...ముందు వేదాంతాన్ని నేర్పుతున్నట్టుంది...సరేలే నీవు ఇంటికి వెళ్ళగలవ్."

"దట్సాల్ రైట్" శంకరం గ్లాసు అందుకున్నాడు.

గ్లాసుల్లోని ద్రవం తరిగిపోతోంది. మనసులు తిమ్మిరెక్కుతున్నాయ్. శరీరాలు తేలికవుతున్నాయి.

సిగరెట్ వెలిగించుకున్నాడు డాక్టర్. శంకరానికొక టివ్వబోయాడు. తల అడ్డంగా తిప్పాడు శంకరం గ్లాసుని నోటి దగ్గరకు తెచ్చుకుంటూ.

"ఈ రోజ్ లిమిట్ అంటున్నా వెందుకో" డాక్టర్ మాటలు ముద్దగా వున్నాయ్.

"అబ్బే నథింగ్...నథింగ్" శంకరం గొంతు తడబడింది.

డాక్టర్ కొద్ది కొద్దిగా సిప్ చేస్తున్నాడు. శంకరం రెండు గుక్కల్లో గ్లాసుని ఖాళీచేశాడు. కళ్ళు పెద్దవి చేసి శంకరం ముఖంలోకి విచిత్రంగా

రేడియోలో యల్లారీశ్వరి గొంతు అష్ట వంకర్లు పోతోంది. శ్రోతల మనసుల్ని రెప రెప లాడిస్తోంది. పాటకు తగ్గట్టు తల ఆడిస్తున్నాడు శంకరం.

"మత్తులేని బతుకు సారం లేని నేల...ఇంకా ఇంకా... వెన్నెల రాని రాత్రిని...ధట్..." శంకరం గొంతులో మాటలు తమ స్వరూపాల్ని మార్చుకొంటున్నాయి వంకర్లు తిరుగుతూ...

"భలే... భలే... కథలు వ్రాసేవాడిలా మాట్లాడావ్" డాక్టరు చప్పట్లు చరిచాడు.

"కథలు రాయలేను కాని కథలంటే పడిచస్తా" శంకరం తూగుతున్నాడు.

"అయితే నేనో కథ చెబుతా విను" డాక్టర్ మరో గుక్క చప్పరించాడు.

"కయావులో చెప్పేవి కట్టుడు కథేగా"

"కట్టు కథ కాదు...జరిగిన సంఘటన"

"ఏంటది?" మూతలు పడుతున్న రెప్పల్ని తెరచి డాక్టర్ కేసి చూశాడు శంకరం.

డాక్టర్ సిగరెట్ పీకను మూలకు గిరాటేశాడు. పెదవులను నాలుకతో తడి చేసుకొన్నాడు, నుదుటను అరచేత్తో తుడుచుకున్నాడు.

"నా గురించి నీకు తెలుసా?" కథ మొదలెట్టకుండానే ప్రశ్నించాడు డాక్టర్.

బిగ్గరగా నవ్వాడు శంకరం. "ఎంతమాట వసిన... నాకు తెలియదా. పేరున్న డాక్టరివి... సంఘంలో గౌరవం వున్న పెద్దమనిషివి"

"అది నా రెండోదశ మాత్రమే... నా మొదటి దశ గురించి చెబుతావిను."

"ఆల్‌రైట్" శంకరం కూర్చొనే స్థితిలో లేడు. కాళ్ళు నిటారుగా చాచి, సోఫాలో వెనక్కివాలాడు.

డాక్టర్ ఆరుపుగా నిట్టూర్చాడు. గ్లాసులో మిగిలి వున్నదాన్ని పూర్తి చేశాడు.

"నేను నేర్చుకున్న వైద్యంతో బాటు ప్రజా సేవమీద నాకున్న ఆసక్తి, నా మీద నాకు కలిగిన నమ్మకం నన్ను ప్రయివేట్ ప్రాక్టీసుకే పురిగొల్పాయ్. పట్టా పుచ్చుకున్నాక ఈ నగరంలోనే నర్సింగ్‌హోం ఓపెన్ చేశాను."

డాక్టర్ మరో సిగరెట్ వెలిగించాడు. శంకరం తనకూ కావాలని చేయి చాపాడు. శంకరం నోట్లో సిగరెట్ వుంచి డాక్టరే వెలిగించాడు దాన్ని.

"కొద్ది రోజుల్లోనే నా వద్దకు వచ్చే రోగుల సంఖ్య పెరగసాగింది. వచ్చిన రోగులు సంతృప్తిగా ఆరోగ్యంతో తిరిగిపోతున్నారు. నాకుపూర్తి నమ్మకం చిక్కింది. కాని... ఒకనాటి రాత్రి..." డాక్టర్ సిగరెట్‌ను గట్టిగా పీల్చి పొగను గాలిలోకి వదిలాడు.

"ఏమయింది?"

"పన్నెండు సంవత్సరాల పిల్లవాడిని నా దగ్గరకు మోసుకు వచ్చారు. ముగ్గురు వ్యక్తులు. అవసరమయిన పరీక్షలన్నీ చేశాను. ఆ అబ్బాయి శరీరం కట్టెలాగ బిగుసుకుపోయింది. మెడ వెనక్కి వాలిపోయి వుంది. ఎంత ప్రయత్నించినా ఒక్క అంగుళమైనా ముందుకి వంగటం లేదు. నోరు తెరువను వీలులేకుండా రెండు దవడలు కరుచుకుపోయాయి. గొంతులో గురక ప్రారంభమయింది. శ్వాస అతికష్టం మీద తీసుకోగల్గుతున్నాడు. అది "టెటనస్" అని తేల్చాను. ఆ పరిస్థితిలో ఎన్ని మందులు వాడినా అంతగా ప్రయోజనం వుండదు. బ్రతికే అవకాశం చాలా తక్కువ."

"అప్పుడు ఏం చేశావ్?" ఆత్రంగా ప్రశ్నించాడు శంకరం సిగరెట్‌ను క్రిందకు జారవిడుస్తూ.

"ఆ సంగతే వారికి వివరించాను. పరిస్థితి మించిపోయిందని చెప్పాను. నే నా కేస్ టేకప్ చేయనని గట్టిగా చెప్పాను. కన్నీళ్ళు కార్చారు. కాళ్ళు పట్టుకున్నాడు. నన్ను దేవుడన్నారు. ఎలాగయినా ప్రయత్నించమన్నారు. ఏమయినా సర్వాలేదన్నారు. నాలో సహజంగా వుండే జాలివల్లనో నా మనసులో ఏదో మూల దాగున్న బలహీనత సంకెళ్ళు వేసింది. చాలా రోజుల వరకు వారి మాటలే గుర్తొస్తూ నా మనసుని నలిపి వేశాయ్. డాక్టర్ రెండు నిముషాలు ఆగాడు.

"క్రమక్రమంగా నా రోగుల సంఖ్య తగ్గసాగింది. ఎలా జరిగిందో ఏమోగాని నాకు వైద్యం సరిగా రాదనే పుకారు పొగలా వ్యాపించింది. గొర్రెల మంద లాటి జనాన్ని చూస్తే నవ్వాలో ఏడ్వాలో తెలియలేదు. ప్రాక్టీస్ మీద విరక్తి మొదలవుతోంది. నర్సింగ్ హోం వదిలి ఎక్కడికయినా పారిపోవాలని పించింది. నా సంకల్పం, నాలోని ఆశ నన్ను ఆపివేశాయి. అంతగా రోగులు లేకపోయినా సంవత్సరం రోజుల పాటు నర్సింగ్‌హోంని నడిపాను. రోజులన్నీ ఒకేలా గడవవు. రాత్రి తర్వాత పగలు. చీకటి పక్కనే వెలుగు తప్పక వుంటాయి. వరుసగా వది కేసులు సక్సెసయ్యాయి. అంతే. డాక్టర్ చేయి మంచిదన్నారు జనం. మళ్ళీ రోగులు పెరిగారు."

కాలింగ్ బెల్ మ్రోగింది. డాక్టర్ వెళ్ళి తలుపు తెరిచాడు.

"నమస్కారం డాక్టర్‌గారూ"

"చలపతీ... రా... లోపలకు" డ్రాయింగ్ రూంలోకి నడిచాడు డాక్టర్. చలపతిని సోఫాలో కూర్చోమని, శంకరం కూర్చొని వున్న గది తలుపులు దగ్గరగా వేసి వచ్చాడు డాక్టర్.

"ఏమిటీ కబుర్లు!" సోఫాలో కూర్చొంటూ ప్రశ్నించాడు డాక్టర్.

చలపతి కళ్ళు దైన్యంతో నిండి వున్నాయ్. "డాక్టర్! మొన్న మా నాన్నగారు పోయారు" విషాదంతో నిండివున్నాయ్ మాట. గొంతు జీరపోయింది.

"వ్వాట్... రంగయ్యగారా?" డాక్టర్ ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. డాక్టర్‌కు ఎవరో తన మెదడుని ముక్కలుగా కోస్తున్నట్టు గుండెను రెండు చేతులతో అదిమేస్తున్నట్లు అనిపించింది. ముఖకవళికలు మారాయి. డాక్టర్‌లోని మార్పును

మంటలు లేపుతున్న భీతి. వెన్నెముకలో జలదరింపు. ఉప్పెనలా పొంగుతూన్న ఉద్వేగం. జరిగింది మిత్రుడు శంకరానికి చెప్పి గుండె తగ్గించుకోవాలనుకొంటున్నాడు డాక్టర్. అలాగయినా కొంత ఆవేదన తగ్గుతుంది. మిత్రుడ్ని ఓ మారు పరీక్ష చూశాడు. స్నేహం మీదనమ్మకం కలిగింది.

"నేను పోయిన వారం ఆపరేషన్ చేశాను రంగయ్యకు."

"ఆ సంగతి నాకూ తెలుసు. రోగం తగ్గటానికి ఆపరేషన్ చేశావే గాని, చావు రాకుండ కాదుగా!" శంకరానికి మత్తు పూర్తిగా వదిలినట్టుంది. మామూలుగా మాట్లాడగలుగుతున్నాడు.

"అదికాదు శంకరం.. రంగయ్యను నేను చంపాను" కుడి చేత్తో రెండు కణతలూ పట్టుకొని నేలకేసి చూస్తూ చెప్పాడు డాక్టర్.

ఆశ్చర్యం నుండి తేరుకోవడానికి రెండు నిముషాలు పట్టింది శంకరానికి.

"ఇంకా మాట్లాడబోకు... డోస్ ఎక్కువయింది ఏదేదో వాగేస్తున్నావ్."

"నో... నో ఐ యామ్ ఆల్‌రైట్. నన్ను చెప్పనివ్వు. నీకు తెలియదేమో! తాగిన వాడి మాటల్లో ఎప్పుడూ పొరపాటు దొర్లదు. రంగయ్య జీవితాన్ని నా చేతుల్తో నేను కుదించేశాను."

"ఏమిటి నీ వనేది?" భృకుటి ముడుస్తూ అర్థం కాలేదన్నట్లు ప్రశ్నించాడు శంకరం.

"అవును శంకరం. పైలోరిక్ అబ్‌స్ట్రక్షన్ అని ఆపరేషన్ చేశాను."

"అయితే" అయోమయంగా వుంది శంకరానికి.

"నామీద నాకున్న మూఢ నమ్మకం చేత వ్యాధి నిర్ణయంలో పొరపాటు జరగదని ఓవర్ కాన్ఫిడెన్స్ వల్ల ఈ పొరపాటు జరిగింది. అవసరమయిన పరీక్షలన్నీ చేయించకుండానే వ్యాధిని నిర్ణయించి ఆపరేషన్ చేశాను. తీరా ఆపరేషన్ చేశాక తెలిసింది. రంగయ్యకు